ఆరోగ్యం మరియు మానవ సేవల విభాగం

# డెవలప్మెంటల్ డిజబిలిటీస్ DD మాఫీ డివిజన్: సర్వీస్ సారాంశం

2024

NEBRASKA

Good Life. Great Mission.

# సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ - ఇండివిడ్యువల్

*క్రింద పేర్కొన్న సర్వీస్ నిర్వచనం మరియు పరిమితులలో అన్నీ వివరాలు మరియు ఆవశ్యకతలు చేర్చబడవు. సర్వీస్ ప్రమాణాలు, పరిమితులు, ప్రొవైడర్ రకాలు మరియు అర్హతలు మరియు రీయింబర్స్మెంట్ సమాచారం కోసం తగిన మెడిక్‌ఎయిడ్ HCBS DD మాఫీని చూడండి.*

## మాఫీ లభ్యత

కంప్రెహెన్సివ్ డెవెలప్మెంటల్ డిజబిలిటీస్ (CDD) మాఫీ

డెవెలప్మెంటల్ డిజబిలిటీస్ అడల్ట్ డే (DDAD) మాఫీ

## NFOCUS సర్వీస్ కోడ్

**సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ -ఇండివిడ్యువల్ - ఏజెన్సీ లేదా వ్యక్తిగతం** 9695

## సర్వీస్ నిర్వచనం

సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ -ఇండివిడ్యువల్ అనేది ఒక హాబిలిటేటివ్ సర్వీస్, ఇది పాల్గొనేవారు పోటీతత్వ సమగ్ర ఉపాధిని నిర్వహించడంలో సహాయపడటానికి వ్యక్తిగతంగా ఉద్యోగ శిక్షణను అందిస్తుంది. సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ – ఇండివిడ్యువల్‌ను సమగ్ర కమ్యూనిటీ ఉపాధి విధానంలో అందించాలి.

## ప్రధాన నియమాలు

A. పాల్గొనేవారు తమ అవసరాల ఆధారంగా ప్రతి సర్వీసును ఎంచుకోవాలి.

1. సర్వీసులు స్వతంత్రతను మరియు కమ్యూనిటీలో కలిసిపోవడాన్ని మెరుగుపరచాలి; మరియు
2. ఎంచుకున్న మాఫీ సర్వీసులు మరియు వాటిని అందించే వారి గురించి పాల్గొనేవారి వ్యక్తిగత సపోర్ట్ ప్లాన్ (ISP)లో డాక్యుమెంట్ చేయాలి.

B. సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ –ఇండివిడ్యువల్‌లో ఇవి ఉంటాయి:

1. ఉద్యోగ సంబంధిత నైపుణ్యాలను నిర్వహించడం మరియు మెరుగుపరచుకోవడం కోసం హాబిలిటేషన్ కార్యక్రమాలు;
2. పాల్గొనేవారిని సహకార్మికులతో అనుసంధానం చేయడం మరియు పాల్గొనే వ్యక్తికి మద్దతు ఇవ్వడం;
3. ఉద్యోగ శిక్షణ అవసరాన్ని తగ్గించడానికి ప్రణాళికను అభివృద్ధి చేయడం; మరియు
4. ప్రయోజనాల ప్రణాళికను అందించే ఉపాధి నెట్వర్క్ ప్రాప్యత, పని సర్వీసుల కోసం టికెట్, పని ప్రోత్సాహక ప్రణాళిక మరియు మద్దతు (WIPA) సర్వీసులు, లేదా ఇతర అర్హత కలిగిన ఉపాధి సర్వీస్ కార్యక్రమాలకు పాల్గొనేవ్యక్తిని రిఫర్ చేయడం.

C. సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ –ఇండివిడ్యువల్ ఒక హాబిలిటేటివ్ సర్వీస్ మరియు ఇందులో హాబిలిటేషన్ కార్యక్రమాలు చేర్చబడాలి. వ్యక్తిగత హాబిలిటేషన్ కార్యక్రమాలను తప్పక నిర్వహించాలి, మరియు సర్వీసును అందించే ప్రతిసారి డేటాను రికార్డ్ చేయాలి.

D. సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ –ఇండివిడ్యువల్‌లో స్వయం-ఉపాధి వ్యాపారాలు ఉండవచ్చు. స్వయం-ఉపాధి కలిగి ఉండటం అంటే అర్థం:

1. లాభదాయకమైన వ్యాపారాన్ని నడుపుతూ నిర్దిష్ట వస్తువులు, ఉత్పత్తులు లేదా బిల్ చేయగలిగిన సేవలను అందిస్తూ నగదు ప్రవాహాన్ని సృష్టించడం;
2. పాల్గొనే వ్యక్తి నడుపుతున్న తమ స్వంత వ్యాపారం లేదా వృత్తి నుండి ప్రత్యక్షంగా ఆదాయాన్ని సంపాదించడం; మరియు
3. వ్యాపారంలో కనీసం 51% యాజమాన్యాన్ని నిర్వహించడం.

E. ఈ సర్వీసులో కొంత భాగాన్ని వర్చువల్‌గా కూడా అందించవచ్చు, ఇందులో ఈ క్రింది వాటితో సహా, అయితే వీటికే పరిమితం కాకుండా ఉంటాయి:

1. వర్చుల్ క్యూయింగ్ మరియు వర్చువల్‌గా అందించగలిగే ఇతర మద్ధతులతో పాల్గొనేవారి అవసరాలను తప్పక తీర్చాలి;
2. బేసిక్ మరియు ఇంటర్మీడియెట్ ఫండింగ్ టైర్‌లో పాల్గొనేవారికి అందుబాటులో ఉంటాయి;
3. ప్రతివారం అందించే సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ –ఇండివిడ్యువల్‌లో అధిక భాగాన్ని వ్యక్తిగతంగా అందించాలి;
4. వారంలో వర్చువల్‌గా అందించే మద్ధతుల పని గంటలు అన్నీ కలిపి 10 గంటలు మించకూడదు; మరియు
5. ఈ 10 గంటలు డే సర్వీస్‌లు, వారానికి అందించే 35 గంటల క్యాప్‌లో చేర్చబడతాయి.

F. సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ - ఇండివిడ్యువల్ ఉదాహరణలలో ఈ క్రిందివి ఉండవచ్చు అయితే వీటికే పరిమితం కావు:

1. వర్క్ షెడ్యూల్ గురించి తెలుసుకోవడం;
2. సహకార్మికులతో కలిసి పని చేయడం;
3. ఉద్యోగ అవసరాల గురించి యజమానితో మాట్లాడటం; లేదా
4. ఉద్యోగ అంచనాల గురించి తెలుసుకోవడం.

G. సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ –ఇండివిడ్యువల్‌కు ఈ క్రింది పరిమితులు ఉంటాయి:

1. పాల్గొనే వ్యక్తి VR మైలురాళ్లను పూర్తి చేసినప్పుడు మాత్రమే సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ –ఇండివిడ్యువల్ అనుమతించబడుతుంది.

   a. తమ స్వంతంగా ఉద్యోగాన్ని సంపాదించుకున్న వారి కోసం ఇది అనుమతించబడదు; లేదా
   b. వొకేషనల్ రీహాబిలిటేషన్ ప్రక్రియకి వెలుపల ప్రొవైడర్ పాల్గొనే వ్యక్తికి అనధికారికంగా మద్ధతును అందించిన సందర్భంలో.

2. సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ –ఇండివిడ్యువల్‌ను DD ప్రొవైడర్‌కు స్వంతమైన లేదా నిర్వహిస్తున్న ప్రదేశంలో అందించకూడదు.
3. పాల్గొనే వ్యక్తి సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ – ఇండివిడ్యువల్‌ను ఇతర డే సర్వీసులతో కలిపి పొందవచ్చు, అయితే రెండిటి మొత్తం వారానికి 35 గంటలను మించరాదు. సోమవారం ఉదయం 12:00 నుండి ఆదివారం రాత్రి 11:59 వరకు ఒక వారంగా నిర్వచించబడుతుంది. ఇతర డే సర్వీసులు:

   a. అడల్ట్ డే;
   b. బిహేవియరల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్;
   c. కమ్యూనిటీ ఇంటిగ్రేషన్;
   d. డే సపోర్ట్‌లు;
   e. మెడికల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్;
   f. ప్రీవొకేషనల్;
   g. సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ - ఫాలో-ఎలాంగ్; మరియు
   h. వొకేషనల్ రీహాబిలిటేషన్ జాబ్ సీకింగ్ మరియు జాబ్ కోచింగ్.

4. కస్టమైజ్ చేసిన గృహ వ్యాపారం నుంచి ఆదాయం కనీస వేతన ఆవశ్యకతలను అందుకోవలసిన అవసరం లేదు.
5. సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ – ఇండివిడ్యువల్‌లో ఈ క్రింది వాటితో సహా పబ్లిక్ ఎడ్యుకేషన్ ద్వారా లభించే ఏదైనా సర్వీస్ లేదా సర్వీసులో భాగం చేర్చబడదు:

   a. ఆఫ్టర్-స్కూల్ పర్యవేక్షణ మరియు ఎండాకాలం విరామాలు, షెడ్యూల్ చేసిన స్కూల్ సెలవులు, మరియు టీచర్ ఇన్-సర్వీసు వంటి స్కూల్ సెషన్ లేని సమయాలలో పగటిపూట సర్వీసులతో సహా స్థానిక స్కూల్ డిస్ట్రిక్ట్ కార్యక్రమాలు; మరియు
   b. ఎంచుకున్న స్కూల్ (పబ్లిక్, ప్రైవేట్, లేదా హోమ్)తో సంబంధం లేకుండా పాల్గొనే వారి కోసం స్థానిక స్కూల్ డిస్ట్రిక్ట్ ఏర్పాటు చేసిన స్కూల్ గంటలలో; మరియు
   c. అందించే లేదా లభించే విద్యా సర్వీసుల గంటలు, వారానికి 35 గంటల డే సర్వీసుల మొత్తంలో చేర్చబడతాయి.

6. సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ – ఇండివిడ్యువల్ మెడిక్ఎయిడ్ లేదా వొకేషనల్ రీహాబిలిటేషన్ ద్వారా అందించే ఇతర సమాన సర్వీసులతో ఓవర్‌ల్యాప్, భర్తీ, లేదా డూప్లికేట్ కాకూడదు.

## ప్రొవైడర్ ఆవశ్యకతలు

A. మాఫీ సర్వీసుల ప్రొవైడర్‌లు అందరూ:

1. మెడిక్‌ఎయిడ్ ప్రొవైడర్ అయ్యి ఉండాలి;
2. నెబ్రాస్కా అడ్మినిస్ట్రేటివ్ కోడ్ మరియు నెబ్రాస్కా స్టేట్ చట్టాలకు వర్తించే అన్నీ శీర్షికలకు అనుగుణంగా ఉండాలి;
3. మెడిక్‌ఎయిడ్ విభాగం మరియు దీర్ఘ-కాల సంరక్షణ సర్వీస్ ప్రొవైడర్ ఒప్పందంలో వివరించిన ప్రమాణాలను పాటించాలి;
4. అభ్యర్థించినప్పుడు DHHS శిక్షణలను పూర్తి చేయాలి; మరియు
5. యూనివర్సల్ జాగ్రత్తలను తీసుకోవాలి.

B. సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ – ఇండివిడ్యువల్‌ను DD ఏజెన్సీ ప్రొవైడర్ లేదా స్వతంత్ర ప్రొవైడర్ అందించవచ్చు.

1. DD ఏజెన్సీ ప్రొవైడర్ అనేది DD సర్వీసులను అందించడానికి మెడిక్‌ఎయిడ్ ప్రొవైడర్‌గా నమోదు చేసుకున్న మరియు DHHS ద్వారా ధృవీకరణ పొందిన కంపెనీ మరియు ఇది ఈ క్రింది బాధ్యతలను కలిగి ఉంటుంది:

   a. పాల్గొనేవారితో కలిసి పని చేసే ఉద్యోగులను నియమించడం మరియు పర్యవేక్షించడం;
   b. అర్హతలు, అనుభవం మరియు ప్రదర్శించిన సామర్థ్యాల ఆధారంగా సిబ్బందిని నియమించడం;
   c. అవసరమైన సంరక్షణ స్థాయిని అందించడానికి సిబ్బందికి అర్హత ఉండేలా శిక్షణను అందించడాన్ని నిర్ధారించాలి;
   d. శిక్షణ ప్రణాళికలు DHHSకు అందుబాటులో ఉంచడానికి అంగీకరించాలి;
   e. సర్వీసుల తగినంత లభ్యత మరియు నాణ్యతను నిర్ధారించాలి; మరియు
   f. ఇతర అడ్మినిస్ట్రేటివ్ విధులు.

2. DD స్వతంత్ర ప్రొవైడర్ మెడిక్‌ఎయిడ్ ప్రొవైడర్‌గా నమోదు చేసుకున్న వెండర్ లేదా వ్యక్తి అయ్యి ఉండాలి మరియు పాల్గొనేవారిచే నియమించబడాలి.

   a. తమ ప్రొవైడర్‌ను నియమించుకునే మరియు పర్యవేక్షించే బాధ్యత పాల్గొనేవారిది.

C. సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ – ఇండివిడ్యువల్ స్వీయ-నిర్దేశితం కావచ్చు.
D. సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ – ఇండివిడ్యువల్‌ను పాల్గొనే వ్యక్తి బంధువు అందించవచ్చు, అయితే అతను పాల్గొనేవారి పట్ల చట్టబద్ధంగా బాధ్యత కలిగిన వ్యక్తి కాకూడదు.
E. పాల్గొనేవారి బంధువు, అయితే సంరక్షకుడు లేదా ఇతర చట్టబద్ధంగా బాధ్యత ఉన్న వ్యక్తి కాకుండా ఇతర ఆవశ్యకతలను అన్నిటినీ అందుకునే వారు సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ – ఇండివిడ్యువల్‌ను అందించవచ్చు.

## రేట్లు

A. సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ – ఇండివిడ్యువల్‌ను పాల్గొనేవారి వార్షిక వ్యక్తిగత బడ్జెట్ మొత్తం నుంచి కొనుగోలు చేయాలి మరియు అధిక రేటు కారణంగా ఫండింగ్ అందుబాటులో ఉండేలా చూడటానికి టీమ్ చర్చ అవసరం.
B. సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ - ఇండివిడ్యువల్ గంటలవారీ ప్రాతిపదికన రీయింబర్స్ చేయబడుతుంది.
C. మాఫీ నిధులను ఈ క్రింది వాటి కోసం ఉపయోగించరాదు:

1. పాల్గొనేవారి వేతనాలను చెల్లించడానికి లేదా వాటికి జోడించడానికి; లేదా
2. వ్యాపారం కోసం ప్రోత్సాహక చెల్లింపులు లేదా రాయితీలు, లేదా సంబంధం లేని వొకేషనల్ శిక్షణ ఖర్చులు.

D. రవాణా ఖర్చు:

1. సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ – ఇండివిడ్యువల్‌లో ఇవి చేర్చబడతాయి;
2. సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ - ఇండివిడ్యువల్ ప్రారంభమయ్యే చోటుకు వెళ్ళడానికి రవాణా ఖర్చు రేటులో చేర్చబడదు; మరియు
3. సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ - ఇండివిడ్యువల్ ముగిసే చోట నుండి రవాణా ఖర్చు రేటులో చేర్చబడదు.

E. DD రేట్లు DD ప్రొవైడర్ వెబ్‌పేజీపై జాబితా చేయబడతాయి.

1. ఒక సమయంలో కేవలం ఒక ఫీజు షెడ్యూల్ మాత్రమే అమలులో ఉంటుంది.
2. ప్రతి షెడ్యూల్‌కు ప్రారంభ తేదీ ఉంటుంది; ఫీజు షెడ్యూల్ ఇకపై చెల్లుబాటు కానప్పుడు ముగింపు తేదీ జోడించబడుతుంది.